క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి



శ్రీరామవరంలో పర్యటిస్తున్న పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని

దెందులూరు: దెందులూరు వైఎస్సార్ సీపీని క్షేత్రస్థాయిలో బలోపేతానికి పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం శ్రీరామవరం గ్రామంలో ఆయన పర్యటించారు. బీసీ, దళిత వార్డుల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆశయాలకు అనుగుణంగా పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి అయ్యేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులు అందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముగిసిన కుట్టు శిక్షణ



కుట్టు మిషన్లు అందజేస్తున్న సర్పంచ్ ఏసమ్మ, ఫాదర్ అమ్మన్‌రాజా

దెందులూరు: కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోవాలని దాతల ఆశయాలను నెరవేర్చాలని దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అన్నారు. శుక్రవారం దెందులూరు ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ జి అమ్మన్ రాజా ఆధ్వర్యంలో ఇచ్చిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఫాదర్ అమ్మన్‌రాజా ఆర్థిక సహాయంతో 30 కుట్టుమిషన్లను గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ శిక్షణ పొందిన మహిళలకు అందజేశారు.

కైకరం శివాలయంలో శంకర జయంతి



కైకరం శివాలయంలో శంకర జయంతి జరుపుతున్న సత్సంగ సభ్యులు

ఉంగుటూరు: మండలంలోని కైకరం శివాలయంలో ఆదిశంకరాచార్య జయంతిని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గీతామృత వాహిని సత్సంగం, సీతారామ గీతార్చన భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతనిఙ చేశారు. శంకరాచార్యులు చిత్రపటానికి పూల మాలలు వేశారు. సత్సంగ వ్యవస్థాపకుడు కొచ్చర్ల కోట శ్రీనివాస్ మాట్లాడుతూ శంకరుల బోధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ జటావల్లభుల సాయిరామ్, జటావల్లభుల జగన్నాదం కూన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

చింతలపూడి: మండలంలోని రేచర్ల గ్రామంలోని సారా శిబిరాలపై దాడి చేసి ఒక మహిళలను అదుపులోకి తీసుకుని, ఐదు లీటర్ల సారా, అరకేజీ బెల్లం, 250 గ్రాముల మూరియా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ పి.అశోక్ తెలిపారు. 20 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. చింతలపూడి సుప్రీంపేటలోని ఓ మహిళను అరెస్ట్ చేసి, 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకోవడంతో పాటు, సారా సరఫరా చేసిన కోటమర్తి బాలకృష్ణపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. రేచర్ల, పట్టాయిగూడెం గ్రామాల్లోని సారా శిబిరాలపై దాడి చేసి ఇద్దరు మహిళల నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఆర్‌వీఎల్ నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు, సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు.

డ్రోన్ స్ప్రేతో మల్బరీ సాగుకు విఘాతం

ప్రత్యామ్నాయ పంటల వైపు మెట్ట రైతుల చూపు



మల్బరీ తోట



వరి పొలాలపై డ్రోన్‌తో స్ప్రే చేస్తున్న దృశ్యం

దెందులూరు: మెట్ట ప్రాంతాల్లో మల్బరీ సాగు మూడు పువ్వులు ఆరు కాయలుగా గతంలో జరిగింది. గత ఐదేళ్లలో మల్బరీ సాగుతో రైతులకు సిరులు కురిపించింది. నేడు ప్రోత్సాహం పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం రైతులకు శాపంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో దెందులూరు ద్వారకాతిరుమల వంటి మెట్ట మండలాల్లో 250 ఎకరాల్లో మల్బరీ సాగు చేశారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో సబ్సిడీలు

ఎస్సీ, ఎస్టీ రైతులకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒక ఎకరానికి 22,800 షెడ్డు కు రూ. 3 లక్షల 60 వేలు, బడ్డీలకు రూ. 40 వేలు, ప్లాంటేషన్‌కు రూ. 40 వేలు, మొత్తం 90 శాతం సబ్సిడీతో మల్బరీ సాగును ప్రోత్సహించారు. ఓసి బీసీలకు సైతం 70 శాతం సబ్సిడీ ఇచ్చారు. మల్బరీ సాగు లాభాలు పంట పండడంతో మెట్ట మండలాల్లో రైతులు ఆసక్తి చూపడంతో జాతీయ ఉపాధి హామీ పథకం సైతం మల్బరీ సాగుకు అనుసంధానమైనిధులు మంజూరు చేసింది. అధికారులు పంటలు సాగు చేసే పొలాలకు రావడం ఈ క్రాప్ చేయడం నివేదికలను ఆన్‌లైన్ చేసి త్వరితగతిన బిల్లులు మంజూరయ్యేవి. మార్కెటింగ్ కూడా మల్బరీ సాగు రైతులకు ఎంతో ప్రోత్సాహంగా రైతులకు ఆసజానకంగా ఉండేది. నేడు గతంలో ఉన్న పరిస్థితులు ఏ ఒక్కటీ లేదు. ప్రోత్సాహం అంతకంటే లేదు.

డ్రోన్ స్ప్రేతో ఇబ్బందులు

నేడు మారిన రైతు ఆలోచన విధానం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం కూలీల కొరత ఖర్చు కారణంగా డ్రోన్లతో స్ప్రే చేయడంతో మల్బరీ పంటలపై స్ప్రే పడి వాసనకి సైతం పంట నష్టం వాటిల్లుతోంది. ఒక్కో ఎకరానికి దాదాపు లక్ష రూపాయలు మల్బరీ సాగుకు నష్టం వాటిల్లడంతో రైతులు మూకుమ్మడిగా మల్బరీ సాగుకు దూరంగా ఉన్నారు. ప్రత్యామ్నాయ పంట వైపు దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే మండలంలో మల్బరీ సాగు చేసే రైతులు నష్టాలు తట్టుకోలేక ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లిపోయారు. మొక్కజొన్న, బెండ, అరటి తోటల సాగుకు మల్బరీ సాగు రైతులు మొగ్గు చూపుతున్నారు.

మల్బరీ సాగుకు రైతుల విముఖత

> కేవలం డ్రోన్ స్ప్రే వాడకం వల్ల మల్బరీ సాగు రైతులు నష్టం జరుగుతుందని ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించారు. మెట్ట మండలాల్లో ఏ ఒక్క రైతు మల్బరీ సాగు గురించి అడగడం లేదు.
> – టి.రత్తయ్య, టెక్నికల్ అసిస్టెంట్

కాలువ కనుమరుగు

పట్టించుకోని అధికారులు



కాల్వను ముళ్లపొదలతో కప్పేసిన దృశ్యం

దెందులూరు: ప్రతి సంవత్సరం వేలాది ఎకరాలకు సాగునీరు అందజేసే సీతంపేట కాలువ నేడు కనుమరుగైంది. దెందులూరు సైఫన్ వద్ద నుంచి హైస్కూల్ రోడ్డు వరకు కాలువ కనిపించిన పరిస్థితి నెలకొని ఉంది. కాలువకు రెండు వైపులా ఉన్న కంచి చెట్లు పెరిగి పెద్దవై కాలువను మూసేశాయి. కాలువలో కూడా చెత్తాచెదారం నాచు పెరుకుపోయాయి. సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని సీతంపేట కాలువ నిరువెత్తు నిదర్శనం. అధికారులు స్పందించి కాలువ రెండు వైపులా ఉన్న చెట్లను తొలగించి కాలువలో చెత్తాచెదారం తీసివేసి వినియోగం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీకి పూర్వవైభవం తీసుకురావాలి



వాసుబాబును సత్కరిస్తున్న ఇటీవల పార్టీ పదవులు పొందిన నాయకులు



మాజీ ఎమ్మెల్యే వాసుబాబును సత్కరిస్తున్న నిడమర్రు జెడ్పీటీసీ సభ్యుడు కోడేకాశి

గణపవరం: కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని, అవినీతి సంపాదనలో తలమునకలై ప్రజలను గాలికొదిలేశారని వైఎస్సార్ సీపీ పీఏసి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ, దాని అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన పలువురు నాయకులు వాసుబాబును పార్టీ కార్యాలయంలో కలిశారు. తమను పార్టీ పదవులలో నియమించడానికి పార్టీ అధినేతకు సిపార్సు చేసినందుకు వాసుబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వాసుబాబును శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేశారు. ఈసందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ కూటమి నాయకులు అబద్ధపు హామీలు, మాయ మాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా ఇంతవరకూ ఇచ్చిన ఏ హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు. కూటమి నాయకుల బండారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పథకాల ఎగవేత అంశాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వైఎస్సార్ సీపీపై ప్రజల్లో అభిమానం ఏమాత్రం తగ్గలేదని, కూటమి ప్రభుత్వం అవినీతి, అసమర్థపాలనతో ఏడాదిలోపే ప్రజల ఛీత్కారాలు ఎదుర్కొంటుందని అన్నారు. రాబోయే రోజులలో వైఎస్సార్‌సిపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు కృషి చేయాలని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలన్నీ మళ్లీ వైఎస్సార్ సీప అధికారంలోకి వస్తే అందుతాయన్న నమ్మకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. వాసుబాబును కలిసిన వారిలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీయూత్ వింగ్ అధ్యక్షుడు, నిడమర్రు జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశి, మహిళావిభాగం అధ్యక్షురాలు, ఉంగుటూరు ఎంపీటీ గంటాశ్రీలక్ష్మి, రైతువిభాగం అధ్యక్షుడు తుమ్మగుంట రంగా, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షుడు అంబటి నాగేంద్రప్రసాద్, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నిడమర్రు ఎంపిపి ధనుకొండ ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండలాల కన్వీనర్లు సంకు సత్యకుమార్, మరడ మంగారావు, రావిపాటి సత్తిబాబు, దండు రాము, పార్టీ నాయకులు పుప్పాల గోపి, ధనుకొండ శ్రీను, పెనుగొండ బాలకృష్ణ, రామకుర్తి నాగేశ్వరరావు, కోడూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

పంటల ఒబ్బిడికి రైతుల పాట్లు

పోలవరం రూరల్: ఆరుగాలం కష్టించి పండించిన పంటను వర్షం నుంచి కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. వాతావరణ మార్పులతో ఇటీవల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. ఏ పూట ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. రోజూ సాయంత్రానికి వాతావరణంలో మార్పు వచ్చి వర్షం పడుతుంది. దీంతో ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్న పంటలను గుట్టలుగా చేర్చి తడవకుండా బరకాలు కప్పుతున్నారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు జాప్యం జరగడంతో పాటు సంచులు కూడా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిచిపోవడంతో శుక్రవారం ఉదయం రోడ్డుపై ఆరబెట్టి బస్తాల్లోకి ఎక్కించుకునే పనులు చేపట్టారు.

కిశోర బాలికలకు వేసవి శిక్షణ శిబిరాలు



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ శారద



కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు



కూచింపూడిలో కిశోరబాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ పార్వతి

దెందులూరు: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోర బాలికలకు మే 2నుంచి నుంచి జూన్ 10వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద అన్నా రు. శుక్ర వారం పెదపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పోతునూరు గ్రామంలో సూపర్ వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కిశోర బాలికల శిక్షణ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ కిశోర బాలికలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు బాలికల హక్కులు చట్టాల గురించి వివరించారు. బాల్య వివాహాల కట్టడికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ప్రాజెక్టు అదనపు డాక్టర్ రాజశేఖర్, పీడీ కార్యాలయం ఈవో మల్లిక, సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పెదపాడు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ పెదపాడు సూపర్‌వైజర్ షేక్ ఫాతిమా బేగం తెలిపారు. మండలంలో శుక్రవారం కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బేగం మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు వేసవిలో కిశోర బాలికలకు వేసవి శిక్షణ తరగులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కిశోర వికాసం 2.0 కార్యక్రమంలో భాగంగా ఈనెల 2నుంచి జూన్ 10వరకు సమ్మర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జీఎంఎస్‌కేలు లక్ష్మికాంతి, అరుణ డే వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల ఆరోగ్యమే భవిష్యత్‌కు ధీమా

పెదవేగి : కిశోర బాలికల సమయంలో మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటే వారి భవిష్యత్ కాలానికి అదే ధీమాగా ఉంటుందని పెదవేగి సెక్టార్ సూపర్‌వైజర్ సీహెచ్ పార్వతి అన్నారు. పెదవేగి మండలం కూచింపూడి గ్రామ సచివాలయంలో శుక్రవారం కిశోరి వికాసులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ పార్వతి మాట్లాడుతూ మాట్లాడుతూ 11 ఏళ్ల నుంచి 18 ఏళ్ల బాలికలను కిశోర బాలికలు అంటారని తెలిపారు. మహిళ భవిష్యత్‌కు ఇది మంచి సమయమని అటు చదవులు, ఇటు ఆరోగ్యం కాపాడుకుంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం ఉణుదుర్రులో కిశోరీ వికాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి ఎస్ ఎలిజబెత్‌రాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ వై గాయత్రి, డిజిటల్ అసిస్టెంట్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలంటూ ధర్నా

దెందులూరు: ధాన్యం కొనుగోలు లక్ష్యం (టార్గెట్) పేరుతో ధాన్యం కొనుగోలు నిలిపివేయడంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వెంకటాపురం రైతు సేవా కేంద్రం వద్ద రైతులు, కౌలు రైతులు శుక్రవారం సాయంత్రం ధర్నా చేశారు. ట్రాక్టర్లు, లారీల్లోకి లోడ్ చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపాలంటూ నినదించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లక్ష్యం వెంటనే పెంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.